ఈ వెలారంభానికి కేంద్రం, రాష్ట్రాలు మొత్తం 751000 టన్నుల బియ్యాన్ని సేకరించాయి. మిగిలినవి ముతక ధాన్యం ముఖ్యంగా జొన్న, రాగి, సజ్జ మున్నగు వాటిని సేకరించడం జరిగింది.

## శాంతియుతంగా కాశ్మీరు సమస్య పరిష్కారం

### షేక్ అబ్దుల్లా అభిలషిస్తున్నట్టు శ్రీ జయప్రకాశ్ వివరణ

శ్రీనగర్, జనవరి 16 — కాశ్మీరు లోయలో ప్రజలకు ఇంకా ఎట్టి దారణ లేకుండా మారే నిమిత్తం కాశ్మీరు సమస్య శాంతియుత పరిష్కారంకావాలని షేక్ అబ్దుల్లా ఆశ వెలిబుచ్చుతున్నట్టు, షేక్ అబ్దుల్లాతో ఇటీవల జరిపిన చర్చలతో తమకు వివరించినట్టు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విన్న ఇక్కడ తెలియజేశారు.

అయితే అధ్యక్షత భావిలో సమస్య పరిష్కారానికి వ్యవహరిస్తున్న సూచనలను షేక్ అబ్దుల్లా చేసినట్టు శ్రీ జయప్రకాశ్ నారాయణ వివరించారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుతం సుహృద్భావ పూర్వక వాతావరణం లేక పోవడం పట్ల షేక్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేసినట్టు శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

కాశ్మీరు ఇప్పటికే రెండు యుద్ధాలకు దారి చూపినదని, ఇండియా పాకిస్తాన్‌ల సైనిక దళాలు తిరిగి సంఘర్షణకు దిగితే పరిస్థితి మరింత అధ్వాన్నంగా వుండగలదని షేక్ చెప్పినట్టు శ్రీ జయప్రకాశ్ వివరించారు.

ఇండియా పాకిస్తాన్‌లు ఉదార సైనిక వైఖరి అవలంబించి, సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయాన్ని షేక్ అబ్దుల్లా వ్యక్తం చేసినట్టు శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

## హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఊరేగింపు

### తమ కోర్కెల సాధనకు సెక్రటేరియట్ ఎదుట ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 16— నగరంలోని వివిధ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్లకు సంబంధించిన సుమారు అయిదు వందల మంది విద్యార్థులు నేడు ఊరేగింపుగా సెక్రటేరియట్‌కు వెళ్ళి, తమ కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ సెక్రటేరియట్ గేట్ల ఎదుట కొంత సేపు బైఠాయింపు ప్రదర్శన చేశారు.

ఎదుటంటి అవాంఛనీయ సంఘటనలో జరుగకుండా పరిరక్షణ నిమిత్తం పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా సెక్రటేరియట్ వద్ద ఏర్పాటు చేయబడింది.

పి. ఇ. డిగ్రీ కోర్సులో డిప్లొమా హోల్డర్లను చేర్చుకోవాలని, ఉస్మానియా కాలేజీలో డిప్లొమా హోల్డర్లను వర్సిటీ ప్రవేశం లేకుండా పి. యు. కోర్సులను తీరిగి ప్రవేశపెట్టాలని, డిప్లొమా హోల్డర్లను ఉద్యోగాల అవకాశాలను ఎక్కువ చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థులు కోరుతున్నారు.

## విజిలెన్స్ కమీషనర్ల సభ

(1వ పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు సత్శీలవంతులై యుండాలని రాష్ట్ర గవర్నర్ వివరించారు.

కొలువు విజిలెన్స్ కమిషనర్లకు చీఫ్ విజిలెన్స్ కమిషనర్ శ్రీ ఎన్. శ్రీనివాసరావు స్వాగతం పలికారు. రాజకీయార్థాలలో అవినీతిదర్శకులు వ్యవహరించడానికి లంక పాల్, లోక అయుక్తుల నియామకానికి వీలుగా ఒక చట్టం రూపొందించాలని పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫారసును కేంద్ర మంత్రివర్గం అమోదించినట్టు శ్రీ శ్రీనివాసరావు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి కూడా ప్రారంభోత్సవ సభకు హాజరయ్యారు.

రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ శ్రీ కె. ఎల్. ఎన్. ఆంతోనిమన్ వందన సమర్పణ చేశారు.

## పాట్నాలో ఎస్. ఎస్. పి. ప్రదర్శన

### ఫ్రంట్ మంత్రివర్గాన్ని సమర్థిస్తూ

పాట్నా, జనవరి 16— యునైటెడ్ ఫ్రంట్ మంత్రి వర్గాన్ని సమర్థిస్తూ బీహార్ సంయుక్త సోషలిస్టు పార్టీ నేడు పెద్దత్తున ప్రదర్శనలు జరిపింది.

కాంగ్రెసు, కోషిత్ దళ్ తమకు అసెంబ్లీలో మెజారిటీ కలదని చెప్పుకుంటున్న సందర్భంలో వీరు ఈ ప్రదర్శన జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన పెద్ద ఊరేగింపుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్, పోలీసుశాఖమంత్రి శ్రీ రామానంద తివారీ పార్లమెంటు సభ్యులు శ్రీ మహారాజ్ సింగ్ భారతి, శ్రీ రామ పేవక్ యాదవ్‌లు నాయకత్వం వహించారు.

ఈ ఊరేగింపులో ఎస్. ఎస్. పి. కార్యకర్తలు, దాని అనుయాయులు అసంఖ్యాకంగా పాల్గొన్నారు.

## వెనుకబడిన ప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ

### ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వివరణ

భువనేశ్వర్, జనవరి 16— దేశంలోని వెనుకబడిన ప్రాంతాలన్నింటి పట్ల ప్రత్యేక శ్రద్ధా సక్తులను ప్రదర్శించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు చెప్పారు.

ఈ విధంగా చేయక పోయిన పక్షంలో దేశం అభివృద్ధి చెందదని ఆమె అన్నారు.

## బెంగాల్‌లో కొత్త సంక్షోభం

(1వ పేజీ తరువాయి)

కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. మిశ్రా, రాష్ట్ర మంత్రులు నగరంలోని దౌత్య కార్యాలయాల ఉద్యోగులు హాజరైనారు.

గత మూడు రోజులుగా జ్వరం వస్తున్నందువల్ల శ్రీ అజయ్ ముఖర్జీ మాత్రం ఈ ఉత్సవానికి హాజరు కాలేకపోయారు.

### డాక్టర్ పి.సి. ఘోష్ హర్షం

ప్రమాణ స్వీకారాలు జరిగిన అనంతరం ముఖ్యమంత్రి డాక్టర్ పి.సి. ఘోష్ పత్రికల వారితో మాట్లాడుతూ ఈ మిశ్రమంత్రివర్గం ఏర్పాటువల్ల తనకంటె సంతోషించే వారు ఎవరూ వుండరని అన్నారు.

కొత్త మంత్రులతో మొదటి క్యాబినెట్ సమావేశాన్ని వచ్చే బుధవారం ఏర్పాటు చేయగలనని ఆయన అన్నారు.

### మంత్రుల శాఖల పునర్విభజన

కాంగ్రెసు సభ్యులు చేరడంతో రాష్ట్ర మంత్రుల శాఖలను పునర్విభజించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ ప

రూ. 10 లకే రేడియో

బేటరీ పెట్టితో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో, అన్ని భాగాలూ గ్యారంటీ గల జపాన్ తయారీ. ప్రపంచంలో స్థానికంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌కు మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2 00 అవసరం. తొలి కేసు తప్పనిసరి. వి. పి. పి. కి రాయండి. నచ్చనిచో సొమ్ము వాపసు చేయబడును.

**American Trading Agency**
**Durgiana (R-3) Amritsar**

ఎలక్ట్రానిక్స్ & రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్

కావలెను

1. ఒక సీనియర్ టైటిల్ అసిస్టెంట్: అర్హత: బి. ఇ (రేడియో) లేదా అందుకు సమానం మరియు స్టాండర్డైజేషన్ ప్రత్యేకంగా అనుభవించగల ఎలక్ట్రానిక్ పరికరాల రంగంలో రెండు సంవత్సరాల అనుభవం. జీతం: రు. 325-10-475-ఇబి-20-575

2. ఇద్దరు జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్లు: గ్రేడ్ I (ఎకటి షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేయబడినది) అర్హత బి ఇ (రేడియో) లేదా అందుకు సమానం మరియు స్టాండర్డైజేషన్‌కు ప్రత్యేకంగా అనుభవించగల ఎలక్ట్రానిక్ పరికరాల రంగంలో రెండు సంవత్సరాల అనుభవం. జీతం: రు. 210-10-290-15-320-ఇబి-20-475.

3. ఒక జాగ్రఫిసిస్ గ్రేడ్ II: అర్హత: ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్ / మెకానికల్ పరికరాల తయారీ మరియు డెవలప్‌మెంట్ వర్క్ రంగంలో కొంత అనుభవంతో బి. ఇ (ఎలెక్ట్రికల్) జీతం: రు. 260-10-290-15-380.

వయస్సు: అన్ని ఉద్యోగాలకు 18 నుంచి 35 సంవత్సరాలు. ఇండియా లో పూర్వపు పోర్చుగీస్ ప్రాంతాలగు గోవా, డయ్యా, దామన్‌లలో నివాసులకు మూడు సంవత్సరాల వరకు సడలింపబడుతుంది. షెడ్యూల్డు కులాల / తెగల అభ్యర్థులకు అయిదు సంవత్సరాలవరకు సడలింపబడుతుంది. పెరిక్ అయిన అభ్యర్థులు ఫీల్డు సర్వీసుకు మరియు ఇండియాలో ఏ ప్రాంతానైనా బదిలీచేయబడవచ్చు. అన్ని ఉద్యోగాలకు తాత్కాలికంగా మాత్రమే అవకాశాలు అన్నవి లభించి అభ్యర్థులు లభ్యంకాని సమయంలో రిజర్వుచేయబడిన ఉద్యోగాలను రిజర్వుచేయబడనివిగా పరిగణించబడతాయి.

ఈ దిగువ వివరాలను పొందుపరచిన అప్లికేషన్‌ను చెస్ట్ మెడియల్, సర్టిఫికేట్ సర్టిఫైడ్ కాపీలను జతపరచి 31-1-68. తేదీలో గా రైక్టర్, ఎలెక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ పి. బి నెం. 103 హెగ్గొండ్స్, బెంగుళూరు-1 వారికి అందేటట్టు పంపవలెను (1) పేరు మరియు చిరునామా (2) దరఖాస్తు చేసిన ఉద్యోగం (3) తేదీ మరియు పుట్టిన తేదీ (4) నివాసపిటి (5) దాయోగ్యతలు (6) బ్రైవింగ్ మరియు అనుభవం (7) వ్రాతపూర్వక పరీక్షలో ఉద్యోగం చేస్తున్నారా / లేగడ చేశారా అయితే యజమానుల పేరు. ఉద్యోగం చేసిన మరియు లభ్యంచేసుకొన్న జీతం అలవెన్సులు వారు గ్రీ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ / లాబొరేటరీలలో దేనిచేసినా లేగడ ఇదే ఉద్యోగానికి ఇవ్వబడినా, అయితే అందుకు సంబంధించిన వివరాలు పొందుపరతండి (8) షెడ్యూల్డు కులం / తెగకు చెందినవారా. ఇప్పటికే ఉద్యోగంలో వున్నవారు తమ తమ అధికారులద్వారా దరఖాస్తు చేయాలి. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజుల ద్వారా వచ్చే అభ్యర్థులకు ప్రాధాన్యం చూపబడుతుంది.

ఇంటర్వ్యూకు పిలవబడిన అభ్యర్థులకు సెకండ్ క్లాసు రైల్వే ఛార్జీ (తక్కువ మరియు సరియైన ప్రయాణపు ఖర్చులు, భోజనం మొదలైనవి) ఇవ్వబడుతుంది. ఇంటర్వ్యూకు పిలవబడిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని రావలెను. ఇంటర్వ్యూకు సంబంధించిన వివరాలు పొందుపరతండి (9) షెడ్యూల్డు కులం / తెగకు చెందినవారా, ఇప్పటికే ఉద్యోగంలో వున్నవారు తమ తమ అధికారులద్వారా దరఖాస్తు చేయాలి. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజుల ద్వారా వచ్చే అభ్యర్థులకు ప్రాధాన్యం చూపబడుతుంది.

# అమెరికా బాంబింగ్ విరమణకు షరతులు

## హనోయ్ తన పక్షంగా యుద్ధ చర్యలు పరిమితంచేయాలని సూచన

వాషింగ్టన్, జనవరి 16—

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులను ఆపడంతో పాటు హనోయ్ కూడా దానికి సమంగా తన యుద్ధదళాలను మానాలని ఇద్దరు అమెరికన్ మాజీ అధ్యక్షులు కలసి ఎనమండుగురు సభ్యుల కమిటీ ఒకటి సూచన చేసింది.

వియత్నాంలో శాంతికి ప్రయత్నాలు కొరతున్నట్లు ప్రకటించుటకు ఈ పౌర కమిటీ అమెరికా బాంబింగ్‌ను ఆపడం వల్ల కలిగే పరిణామాలను పేర్కొంటూ హనోయ్ కూడా కొన్ని చర్యలను తీసుకొనాలని కోరింది.

హనోయ్ దక్షిణ వియత్నాంకు వెళ్లకుండ ట్రైలర్ నాయుగిని నడపడం మానాలని తమ భూభాగం నుంచి అమెరికన్ సైనికులపై కాల్పులను ఆపవలసిందిగా ఈ కమిటీ సూచించింది.

అమెరికా బాంబింగ్ విరమణతో హనోయ్ ఈ చర్యలను తీసుకుంటే దక్షిణ వియత్నాంలో అమెరికా పోరాటపు ఉధృతాన్ని తగ్గిస్తుంది. దాని ప్రకారం వియత్నాంగీలు తిరుగుబాటు చర్యలను మానాలని ఈ విధంగా ఇరువైపులా యుద్ధ చర్యలను తగ్గించవచ్చును అని కమిటీ పేర్కొన్నది.

ఈ కమిటీలో మాజీ అధ్యక్షులు జనెన్ హోవర్, హారీ ట్రూమన్, మాజీ విదేశాంగ మంత్రి డీన్ అచెసన్, హార్వర్డ్ లా విద్యాలయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ జేమ్స్ కానంట్, జనరల్ ఒమర్ బ్రాడ్లే ఉన్నారు.

### మార్కోస్ ప్రతిపాదన

కౌలాలంపూర్, జనవరి 16— వియత్నాంలో శాంతిస్థాపనకు ఆసియా రాజ్యాల సభను ఏర్పాటుచేయాలని, ఫిలిప్పీన్స్ అధ్యక్షులు మార్కోస్ సూచించారు. మలేసియా ప్రధాని, ఈ ప్రతిపాదనను కార్యరూపంలోకి తీసుకొనవలసినదిగా దానికై చేయవలసినవని చాలా కలదని వివరించారు.

### డిన్‌రస్క్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 16— వాషింగ్టన్ శాంతి ప్రతిపాదనపై దక్షిణవియత్నాంతోను సమస్యతో సంబంధంకల ఇతర దేశాలతోను జరిగిన సంప్రదింపులకు అమెరికా ఎట్టి స్థితిని తీసుకొనలేదని విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ధృవీకరించారు.

### వియత్నాం యుద్ధ నివారణకు మరొక ప్రతిపాదన

కీవ్, జనవరి 16— వియత్నాంలో యుద్ధ నివారణకు ఇండోచైనా రాజ్యాల తటస్థత్వాన్ని కాపాడగల కిరుగ్లిస్ వారి అధ్యక్షుడు జార్జిరోమ్నీ ఒక ప్రతిపాదన చేశారు.

మిషిగన్ గవర్నర్ జార్జి రోమ్నీ శుక్రవారం వియత్నాంలో సహా ప్రపంచ వ్యాప్తన చేసిన పర్యటన ముగించి వచ్చారు.

ఉత్తర దక్షిణ వియత్నాంలు, లావోస్, కంబోడియాలలో శాంతి పరిరక్షణకు ప్రపంచ ప్రజాభిప్రాయాలను సమీకరించవలసిన అవసరం ఉందని రోమ్నీ అభిప్రాయపడ్డారు.

### అమెరికాకు కాస్ట్రో ప్రతిపాదన

### గువేరా మృత దేహాన్ని సైన్ వందమంది భేటీలను వదిలిపెట్టమని

హవానా, జనవరి 16— క్యూబా నిర్మాణ వియత్నాంకు ఎర్పాట్లు గువేరా మృతదేహాన్ని తమకు అప్పగించి పక్షంలో అమెరికా కోరుకొనే నూరుమంది రాజకీయ ఖైదీలను తమ దేశం నుంచి వదలగలమని క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో ఒక ప్రకటన చేశారు.

క్యూబా ప్రసిద్ధ రాజకీయ ఖైదీగా నేరుగా హవానాలో మాటాడినట్లు వదలిపెట్టే ప్రయత్నం చేయగలమని అమెరికా చెప్పినట్లు బొలీవియా సర్వాధికారి అధ్యక్షుడు బారియంటోస్ ఒక ప్రకటనలో తెలిపారు. కాస్ట్రో అంగీకరించలేదు. బొలీవియన్ తిరుగుబాటు నాయకుడు గువేరా మృతదేహాన్ని క్యూబా అధికారులు పాతిపెట్టారని ఆరోపించారు.

బొలీవియా ప్రభుత్వం గువేరా భౌతిక కాయానికి ఈ పరికే అంత్యక్రియలను ఏర్పాటు చేసింది.

# అమెరికా మహిళల వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు

వాషింగ్టన్, జనవరి 16— వియత్నాంలో కొద్దిపిణ్యంగా జరుగుతున్న హత్యాకాండను అసహనీయమైనదిగా కోరుతూ షాపు మూతకట్టిన నల్లని వస్త్రాలు ధరించిన మూడు వేలమంది అమెరికన్ మహిళలు, గృహిణులు, రచయిత్రులు, నటీమణులు, ప్రొఫెసర్లు అమెరికన్ కాంగ్రెస్ భవనంవద్ద ఊరేగింపుగా వచ్చారు.

8 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల ప్రదర్శకులు పిల్లలతో క్రమశిక్షణతో కాంగ్రెస్ భవనానికి వెళ్ళి తమ ప్రతినిధుల ద్వారా అమెరికా కాంగ్రెస్ ప్రముఖులకు వియత్నాం యుద్ధాన్ని అంతమొందించాలని కోరుతూ పిటిషన్లను అందించారు.

వాషింగ్టన్ పీస్ గుండా పాపులు పెరుగుతూ వస్తున్న ఊరేగింపుకు అమెరికా కాంగ్రెస్‌కు ఎన్నికయిన తొలి మహిళ కమారా డనెటోన్ కిసీ 89 సంవత్సరాల నాయకత్వం వహించారు.

ఈ ఊరేగింపులో పాల్గొనడానికి కాలిఫోర్నియా లాంటి దూర ప్రదేశాలనుంచి బస్సులు, రైలుబండ్లు, విమానాలలో చాలామంది వచ్చారు. అన్నిరకాల మహిళలు "వియత్నాం యుద్ధాన్ని అపి స్వదేశంలో సాంఘిక కష్టాలను నివారించండి" అని ప్రార్థించిన పతాకాలను ధరించారు. ఒక సంవత్సరం వయస్సుగల పుత్రుని తీసుకొని ఒక స్త్రీ ఈ ఊరేగింపులో పాల్గొన్నది.

శ్రీమతి మార్టిన్ లూథర్ కింగ్, రథయాత్రి జె నికాలిమిట్ బోర్డు, శ్రీమతి డగ్మార్ బర్లన్, వాసిమోర్స్, ఎర్నెస్టు గ్రునింగ్ ఈ ఊరేగింపులో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఆగ్నేయాసియా అభివృద్ధి

## ఆర్థిక సముద్ధరణకు విస్తృత ప్రాతిపదికపై ఒక సంఘం ఏర్పాటుకు ఇండియా సూచన

సింగపూర్, జనవరి 16 —

ఈ మధ్య ఏర్పాటు చేసిన ఆగ్నేయ ఆసియా సంఘంకన్నా విస్తృత ప్రాతిపదికపై ఆగ్నేయ ఆసియా రాజ్యాలకు ఒక సంస్థను ఏర్పాటుచేస్తే దానిలో చేరడానికి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటానికి ఇండియా ఒక ప్రతిపాదన చేసింది.

భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్ కౌల్ ఈ ప్రతిపాదనను గురించి నిన్న సింగపూర్ విదేశాంగమంత్రి ఎస్. రాజరత్నంతో చర్చించారు.

ఫిజీకి బయలుదేరి వెళ్లేముందు శ్రీ కౌల్ మలేసియా నాయకులతో రెండు రోజులపాటు సంప్రతింపులను జరిపారు. విస్తృత ప్రాతిపదికపై ఆగ్నేయ ఆసియా రాజ్యాల సమూహాన్ని ఏర్పరిస్తే ఈ ప్రాంతం ఆర్థికాభివృద్ధికి ఇండియా తోడ్పడగలదని, ఆ సంస్థ నుంచి ఎట్టి సహాయాన్ని ఆశించబోదని ఆయన స్పష్టం చేశారు.

ఆగ్నేయ ఆసియా అభివృద్ధికి ఇతోధిక సహకారాన్ని సమకూర్చుకొనవలసిందిగా గత మే నెలలో అప్పుడు విదేశాంగమంత్రిగా వున్న శ్రీ ఎం. సి. చాగ్లా సింగపూర్, కౌలాలంపూర్‌లను సందర్శించినప్పుడు సూచన చేశారు.

సింగపూర్‌లో పారిశ్రామికవాడ విస్తరణకు భారతదేశం తోడ్పడగలదని శ్రీ కౌల్ తెలిపారు. ఆసియాతోపాటు ఐరోపా సింగపూర్‌కు సహకారంలో ఇండియాసహాయం సిద్ధంగా వున్నదని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ కౌల్ ఇక్కడి నుంచి రంగూన్ వెళ్ళిపోయారు.

### మారిషస్ లో బ్రిటిష్ నౌకాదళ స్థావరం

ఎత్తివేతవల్ల నిరుద్యోగులయ్యే భారతీయుల గురించి కూడా శ్రీ కౌల్ జపాన్‌తో చర్చించారు. సింగపూర్ పౌరసత్వం పొందిన భారతీయులు వారు కోరక సింగపూర్ రిపబ్లిక్ 26 వేల మంది భారతీయులు వున్నారు.

# ఫిజీ - ఇండియా దేశాల మధ్య వివిధ రంగాలలో సహకారం

## ఆ దేశంలో పర్యటించిన భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కౌల్ ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 16—ఇండియా అధికార ప్రతినిధివర్గం ఫిజీ పర్యటనలో జరిపిన సంప్రతింపులు ఫలితంగా ఉభయదేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక రంగాలలో సహకారం పెంపొందగలదని భావించబడుతున్నది.

విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నాయకత్వాన భారత ప్రతినిధివర్గం ఫిజీ దీవులలో పర్యటన ముగించుకొని ఇండియాకు బయలు దేరింది. సింగపూర్ విమానాశ్రయంలో అలిండియా రేడియో విలేకరితో మాట్లాడుతూ ఫిజీ దీవులలో భారతీయుల స్థానిక ఫిజియన్లు సుహృద్భావ వాతావరణంలో మసగిగలుగుతున్నందుకు తాను హర్షిస్తున్నట్టు శ్రీ కౌల్ చెప్పారు. వివిధ జీవిత రంగాలలో వారు కలసిపట్టుగా వ్యవహరించుకుంటున్నారని ఆయన అన్నారు.

ఇండియా ప్రతినిధివర్గం ఫిజీ గవర్నరును, ముఖ్యమంత్రిని, మంత్రివర్గ సభ్యులను కలుసుకొని సంప్రతింపులు జరిపింది.

ఫిజీలో వి భారతీయ నాయకులతోను, ఫిజియన్ నాయకులతోను, వాణిజ్య మండళ్ల ప్రతినిధులతోను ప్రతినిధి వర్గం సభ్యులు సంప్రతింపులు జరిపారు.

# బ్రాజిలలో రైలు ప్రమాదం

## అర్గురి మృతి, 60 మందికి గాయాలు

సావోపావులో (బ్రాజిల్), జనవరి 16— బ్రాజిల్ ఇండియా రైల్వేపై జరిగిన రైలు ప్రమాదంలో ఆరుగురు మరణించారు. 60 మంది గాయపడినారు. మరణించిన వారిలో ఇద్దరు పిల్లలున్నారు.

సావోపావులో, బాంబోసిల మధ్య జరిగిన ఈ ప్రమాదం కారణం తెలియరావడం లేదు.

తిలక్ ఆయుర్వేద వైద్య కళాశాలలో జనవరి 15వ తేదీ రాయలసీమ సొసైటీ గ్యాసి ప్లాంటి ప్రదర్శన కాగా ఒకరు మరణించినట్లు, పదిమంది గాయపడినట్లు వూహించారు.

# భారత సైనిక దళం ప్రధాన కర్తవ్యం

## శత్రువులకు అభేద్య గా రూపొందడమేనని జనరల్ కుమారమంగళం ఉద్ఘాటన

### ఢిల్లీలో జరిగిన పెరేడ్‌లో 46 మందికి సేన, విశిష్ట సేవా పతకాల బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 16—

మన దేశంపై దురాక్రమణకు తలపడే శత్రువుల ప్రయత్నాలను నిమ్మచేయడానికి వీలుగా పటిష్టమైన శిక్షణద్వారా అతి సమర్థవంతమైన దళంగా రూపొందే బాధ్యత ప్రస్తుతం భారత సైనికదళంపై వున్నదని సైనిక దళ ప్రధానాధికారి జనరల్ కుమారమంగళం ఉద్ఘాటించారు.

తేలి కంటోన్మెంటులో నిన్న ప్రభుత్వం తరఫున జరిగిన సైనిక దినోత్సవ పెరేడ్‌ను ప్రసంగిస్తూ, ఆత్మీయ రక్షణ సమయంలో ఎట్టి అజాగ్రత్త కూడదని జనరల్ కుమారమంగళం హెచ్చరించారు.

హిందూదేశంలో జనరల్ కుమారమంగళ ప్రసంగించారు.

ఈ సందర్భంగా సైనిక దళంలోని 46 మంది అధికారులు, జవాన్లకు సేన, విశిష్ట సేవా పతకాలను సైనిక దళాల ప్రధానాధికారి బహూకరించారు.

26 సేన పతకాలలో ఆరింటిని, దేశరక్షణకోసం అసువులర్పించిన సైనికులకు ఇవ్వడం జరిగింది.

విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నాయకత్వాన భారత ప్రతినిధివర్గం ఫిజీ దీవులలో పర్యటన ముగించుకొని ఇండియాకు బయలు దేరింది. సింగపూర్ విమానాశ్రయంలో ఆలిండియా రేడియో విలేకరితో మాట్లాడుతూ ఫిజీ దీవులలో భారతీయులు స్థానిక ఫిజియన్లు సుహృద్భావ వాతావరణంలో మసగిగలుగుతున్నందుకు తాను హర్షిస్తున్నట్టు శ్రీ కౌల్ చెప్పారు. వివిధ జీవిత రంగాలలో వారు కలసిపట్టుగా వ్యవహరించుకుంటున్నారని ఆయన అన్నారు.

ఇండియా ప్రతినిధివర్గం ఫిజీ గవర్నరును, ముఖ్యమంత్రిని, మంత్రివర్గ సభ్యులను కలుసుకొని సంప్రతింపులు జరిపింది.

ఫిజీలో వి భారతీయ నాయకులతోను, ఫిజియన్ నాయకులతోను, వాణిజ్య మండళ్ల ప్రతినిధులతోను ప్రతినిధి వర్గం సభ్యులు సంప్రతింపులు జరిపారు.

# మంగోలియా, ఇండియాల మధ్య సాంస్కృతికవిస్తరణం

## న్యూఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 16— ఇండియా, మంగోలియాలు నేటి రెండు సంవత్సరాల వాణిజ్య, సాంస్కృతిక విస్తరణ కార్యక్రమానికి సంతకాలు చేసినవి.

రెండు దేశాల మధ్య 1956లో కుదిరిన ఒప్పందం క్రింద ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దానిపై కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి పి. ఎన్ దేవాల్, ఇండియాలోని మంగోలియా రాయబారి పీయస్ ఖోన్యాయిల్ సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమం క్రింద మంగోలియా గాయకులు, నటకళాకారులు విపణులు ఇండియా సందర్శిస్తారు.

భారతీయ చిత్రపటముల ప్రదర్శనను మంగోలియాలో ఏర్పాటు చేస్తారు.

# కేరళ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

## ప్రతిపాదనకు అనుమతి కోరే నోటీసుకు అసెంబ్లీ తిరస్కృతి

తిరువనంతపురం, జనవరి 16— కేరళలో ఏడు మాసాలుగా అధికారంలో వున్న యునైటెడ్ ప్రంట్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కేరళ తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. ఎం. జార్జి ఇచ్చిన నోటీసు నేడు శాసనసభ అనుమతి పొందలేకపోయింది.

తిరుగుబాటు కాంగ్రెసు, కాంగ్రెసు పక్షాలు ఇద్దరు ఇండిపెండెంట్లు కలిసి మొత్తం 16 మంది ఈ నోటీసును బలపరచారు. అది శాసనసభ అనుమతి పొందడానికి అవసరమైన అనుమతి పొందడానికి అవసరమైన మెజారిటీ ఇవ్వలేకపోయింది. పక్షాల సంఖ్యాబలం ఇరవైమంది పక్షాల సభ్యులు పాల్గొనవలసి వున్నది.

స్పీకర్ శ్రీ డి. దామోదరన్ పోట్టి నోటీసును తిరస్కరించినట్టు ప్రకటించారు.

అధికార పార్టీలో భాగమైన యునైటెడ్ ఫ్రంట్ మొత్తం బలం 116. వారిలో స్పీకర్, పార్టీ నుంచి బహిష్కృతులైన ఇద్దరు ఎస్. ఎస్. పి. సభ్యులు కూడా వున్నారు.

# సాంకేతిక విద్యకు ఇతోధిక ప్రాధాన్యం

## చండీఘర్ భద్రత రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ వివరణ

చండీఘర్, జనవరి 16— శాస్త్రీయ రంగంలో పురోగమించడానికి సాంకేతిక విద్య దోహదం చేస్తుందని, అందువల్ల సాంకేతిక విద్యకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలని రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

మండీలో విస్తర్ధం దృష్యాను, మనం ఎదుర్కొంటున్న సమస్యలు దృష్యాను శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో ఇంకా చాలా తోడ్పాటు మనం కూడా అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు.

రు. 1.77 కోట్ల వ్యయంతో ఇక్కడ నిర్మించిన రక్షణ సంస్థ ఎలక్ట్రానిక్ పరికరాల ప్రాంతోత్సవంచేస్తూ శ్రీ స్వర్ణసింగ్ పైవిధంగా అన్నారు.

అతిశీఘ్రమైన ఎలక్ట్రానిక్ పరికరాలు అధిక వేగంతో హైడ్రోగ్రాఫ్‌లు తీయగల కెమెరాలను ఈ పరిశోధన శాలలో ఏర్పాటు చేశారు.

గుంటూరులోని ఆంధ్ర యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రానికి వైస్ చాన్సలర్. ప్రిన్సిపాల్‌గా నియమితులయిన ప్రొఫెసరు కె. సచ్చిదానందమూర్తి. ప్రస్తుతం ఈ కేంద్రంలో తెలుగు శాఖలో పనిచేస్తున్నారు. ఇటీవలే "ఆసియా కవిత్వ తత్వశాస్త్రాలు, సంస్కృతులు" అనే కొత్త పరిశోధనాన్ని కూడా ప్రారంభించారు. శ్రీ సచ్చిదానందమూర్తి దీనికి కూడా అధినేతగా వుంటారు.

# శ్రీ ఎ. కె. గోపాలన్‌కు జరిమానా

## కోరు ధిక్కరణ నేరంపై

కొచ్చిన్, జనవరి 16— పార్లమెంటు సభ్యుడు కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ కె గోపాలన్ కోర్టు ధిక్కరణ ఆరోపణకింద దోషి అని విధించి, రెండు వందల రూపాయల జరిమానా లేదా ఒక నెల సాధారణ జైలుశిక్షను విధిస్తూ నిన్న కేరళ హైకోర్టు తీర్పు చెప్పింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ మలయాళం దినపత్రిక "దేశాభిమాని" చీఫ్ ఎడిటర్, కార్యనిర్వాహకుడు శ్రీ పి. గోవిందపిళ్ళై, ముద్రణకర్త శ్రీ ఎం. గోవిందన్ కుట్టిలను కూడా అదే నేరంపై దోషులని నిర్ణయించి, మందలింపుతో వదిలిపెట్టాలని కోర్టు ప్రకటించింది.

శ్రీ కె కె నూరుద్దీన్ ఈ ముగ్గురిపై కోర్టు ధిక్కరణ నేరానికి దాఖలు చేశారు. కలూర్ పోలీసులు రికార్డు చేసిన ఒక హత్య కేసు ముద్దాయిలో శ్రీ నూరుద్దీన్ ఒకరు.

# నూనెలు, నూనెగింజలకు హెచ్చుగా ఋణ సౌకర్యాలు

## కంట్రోల్స్‌ను సడలిస్తూ షెడ్యూల్డు బ్యాంకులకు రిజర్వుబ్యాంకు ఆదేశం

బొంబాయి, జనవరి 16—

వనస్పతితో సహా అన్ని వంటనూనెలు, వేరుశెనగలు మరికొన్ని ఇతర నూనెగింజలకు ఇచ్చే ఋణ సహాయంపై విధించిన నిబంధనలను సడలిస్తూ షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులకు రిజర్వు బ్యాంకు రెండు ఆదేశాలు జారీ చేసింది.

వేరుశెనగ వంటి అవసరంగా వున్న దినుసులు, వాటి ధరలు లగ్గల అవకాశమున్నందున, ఈ రెండు ఆదేశాలను రిజర్వు బ్యాంకు సవరించింది, ఈ ఉత్పత్తులను తగ్గించింది.

వనస్పతితో సహా అన్ని వంటనూనెలకు ఇచ్చే ఋణాలపై గరిష్ఠ పరిమితిగా, 1967లో ఇందుకు సంబంధించిన రెండు సంవత్సరాల కాలంలో ఇచ్చిన అడ్వాన్సులలో నూటికి నూరు శాతాన్ని స్థిరీకరించారు. అంతకు ముందు 1964-65 సంవత్సరాల కాలంలో గరిష్ఠ పరిమితి 90 శాతం మాత్రమే.

వనస్పతి తయారీదార్లు, రిజిస్టర్డు ఆయిల్ మిల్లులకు ఋణసహాయం సవరణలో కనీస వ్యత్యాసాన్ని 50 శాతం నుంచి 35 శాతానికి తగ్గించారు. సవరణలో ఈ వ్యత్యాసం 00 శాతంగా కొనసాగించబడుతుంది.

తొలుత జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం లభ్యంచేయబడిన కన్వెన్సు, ఇతర మినహాయింపులు కొనసాగించబడతాయి.

# నాగభూషణుల ప్లెబిసైట్

## అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద జరగాలట

కొహిమా, జనవరి 16— నాగ జాతి సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ పర్యవేక్షణ క్రింద ప్లెబిసైట్ జరగాలని అజ్ఞాత నాగ జాతీయులు కోరుతున్నారు.

ఆ ప్లెబిసైట్ తీర్పుకు కట్టుబడి వుండగలమని పేర్కొంటూ ఒక తీర్మానాన్ని అజ్ఞాత నాగ ప్రతిపాదిత రాజకీయ సంస్థ అయిన నాగ జాతీయ మండలి సమావేశంలో ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ మండలి సమావేశం రేపు ప్రారంభం కానున్నది.

ఈ తీర్మానంపై ఏకాభిప్రాయం కలదని అజ్ఞాత నాగ నాయకుల సమ్మిళిత వర్గాల వారు పేర్కొన్నారు.

ఇది కొత్త సూచన ఏమీకాదు. ఈ అభిప్రాయాన్ని నాగ జాతీయ మండలి అధ్యక్షుడుగా ఎన్నికైన వెంటనే 1949 లో ఫిజో వెలిబుచ్చారు.

ఈ సూచనను అప్పటి ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ తోసిపుచ్చారు.

# జాతీయ భాషా సమస్యకు శాంతియుత పరిష్కారం

## రాజకీయ పక్షాలకు లోకసభ స్పీకర్ విజ్ఞప్తి

బెరంపురం, జనవరి 16—

భాషా సమస్యను పరిష్కరించవలసిందిగా లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నిన్న అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

భాషా సమస్యను పరిష్కరించడంలో విఫలమైన పక్షంలో మనము దేశ ఐక్యతకు కలవికాలను నాటినట్టు భావితరాలవారు విమర్శించగలరని ఆయన హెచ్చరించారు.

బెరంపురం యూనివర్సిటీ మొదటి పాత్రోత్సవసమయంలో భాషా సమస్యను అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో మార్గాన్ని కనుగొనడంలో సంకుచిత వాదాలు అడ్డు రాకూడదని ఆయన అన్నారు.

ఆంధ్రలో సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రాంగ కిందట్లైన పద్ధతులకు, హింసాత్మక చర్యలకు పాల్పడడాన్ని ఆయన గర్హించారు.

రేపటి సమస్యలను తగులపెట్టడం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం అందోళనలో ఒకభాగం కావడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ఇండియావంటి పేదదేశం అట్టి నష్టాన్ని భరించడానికి ఆయన అన్నారు.

యువకులలో విశ్వాసాన్ని పెంచి, వారిని ప్రయోజకులనుగా పెంపొందించగా ఇయా చేయవలసిన అవసరం కలదని శ్రీ రెడ్డి నొక్కివక్కాణించారు.

విద్యావంతులైన నిరుద్యోగుల సమస్యను పరిష్కరించడంలో కొత్త పద్ధతులను అవలంబించాలని ఆయన ఉద్ఘాటించారు.

యువకులకు భవిష్యత్తుపై విశ్వాసం ఉండాలని ఆయన అన్నారు. నిరుద్యోగం అత్యంత క్లిష్టమైనదని, విద్యావంతులకు ఉద్యోగాలు లేకుండా వుంటే మన జాతి మనుగడ సాధ్యపడుకుండదని ఆయన ఉద్ఘాటించారు.

జాతీయ సంపద పంచిపెట్టడంలో కూడా శ్రీ సంజీవరెడ్డి పక్షపాతం వెలిబుచ్చారు.

# "అశ్రిత పక్షపాతికి కాంగ్రెసు పార్టిదే పూర్తి బాధ్యత"

## శ్రీ ఎస్.ఎన్. ద్వివేది విమర్శ

కలకత్తా, జనవరి 16— దేశంలో ప్రజలు నెలకొనివున్న అవస్థితికి పరిస్థితికి కాంగ్రెసు పరిపాలనే కారణాలని లోకసభలో ఎస్. ఎస్. పి గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది విమర్శించారు.

ఎర్రకోటలోని డాక్టర్ ఫూడ్ మంత్రిత్వశాఖలో కాంగ్రెసువారు ఎక్కువగా పెట్టుకొని వ్యాఖ్యానిస్తూ ఇవి కాంగ్రెసువారి అవకతవకలకు ఉదాహరణలని అయన అన్నారు.

ఇవి వాస్తవాలు మార్చడానికి రాజకీయ జీవితంలో మరింత అస్థిరత పరిస్థితికి దారితీయగలదని ఆయన హెచ్చరించారు.

"దేశంలో ప్రస్తుత అస్థిర పరిస్థితి ఏర్పడడానికి కాంగ్రెసు పార్టీదే బాధ్యత. అశ్రిత పక్షపాతికి ఎ మిశ్రమ మంత్రివర్గంలో కాంగ్రెసు పార్టీ చరిత్రవల్ల సమస్య మరింత క్లిష్టమైనది. ఈ ప్రభుత్వం చివరి వరకు అధికారంలో వుంటుందని నేను భావించడంలేదు."

# భారత సైనికదళం

శ్రీ కుమారమంగళం ఉద్ఘాటించారు.

మిక్కిలి శోభాయమానంగా జరిగిన ఈ పెరేడ్‌లో 2500 మంది జవాన్లు వాళ్లాధికారులు సైనిక విన్యాసాలు చేశారు.

1949లో భారత సైనికదళానికి ప్రధానాధికారిగా తొలి భారతీయుడు జనరల్ కె. ఎం. కరియప్ప పదవీబాధ్యతలను విస్మరించి రోజున స్వీకరించిన సందర్భంగా, నిన్న ఈ ఉత్సవం జరుపబడింది.

సర్వోన్నత సిబ్బంది ప్రధానాధికారి రియర్ అడ్మిరల్ ఎ. కె చటర్జీ, వైమానిక దళాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్ సింగ్ పాల్గొనగా ఈ పెరేడ

# దినవాక్యం

## అధికారభాషాసమస్య : పెద్దల కర్తవ్యం

అధికారభాషా తగువు చాలా క్లిష్టంగా తయారయినది. ఈ కిష్ట పరిస్థితులకు ఒకవైపు హిందీవాదులు, మరొకవైపు ప్రభుత్వం కారణమనక తప్పదు. ఇంగ్లీషు పరాయి భాషయే. దానికి అధికార భాషార్హత ఇవ్వడం అవమానకరమని కొందరి ఉద్దేశం. దేశంలో ఇన్నిటి ఎన్నో భాషలు వున్నాయి. అవన్నీ ఒకప్పుడు వరాలు భాషలుగా ఈ దేశంలో దగుమతి అయినవే. హిందీ భాష వాటిలో ఒకటి.

ఈ దేశానికి విజాతియుడైన మాతృభాషలు ద్రావిడ భాషలు, ఆదిమ నివాసుల భాషలు మాత్రమే. వీటికి అ భాషలలో దేనినో అధికారభాషగ గుర్తించాలి. సంస్కృతం ఈ దేశానికి మాతృభాష కాదు. అలాగే దేశంలో ఇంగ్లీషును స్థానపరిచి దేశభాషలలో ఒకటిగ ప్రతిష్ఠించునప్పుడు. దానిని త్రోసివుచ్చడం సమంజస మనిపించుకోదు.

ఏ రాష్ట్రంవారు ఆ రాష్ట్రభాషను కేంద్ర ప్రభుత్వం అధికార భాషగ గుర్తించమని పట్టం చేయమని కోరేహక్కు కలదు. అందోళనచేసే హక్కుకాని వున్నదనుకోవడం అన్యాయం. అలా కోరే హక్కు సమంజసమయినదయితే, అది మాకు వద్దనికాదు, వద్దు అనే హక్కును ఇతర రాష్ట్రాలు కలిగి వుంటాయి. ఇప్పుడు హిందీవాదులు చేస్తున్నట్లు అందోళన తీవ్రతెన్నులు చూసేకదా దానిని అక్కరలేదనే ప్రజలు అదే పద్ధతులు, మార్గాలు అనుసరిస్తున్నారు.

ఈ భాషా సమస్యలో రాజకీయ నాయకులు, పార్టీలు కోట్యం తగదు. దీనిని విద్యావేత్తలు, బుద్ధిమంతులు అలోచనలకు వదలాలి.

భాషా సమస్య పరిష్కారం కోసం విద్యార్థులపై బలవంతాలు వద్దనీ, మాతృభాషతో పాటు హిందీకాని, ఇంగ్లీషుకాని ఈ రెండింటిలో ఏదో ఒకదానిని అభ్యసించే స్వేచ్ఛ విద్యార్థులకు వదలాలి. కొన్ని శక్తులు ప్రజలు ఏ భాషనుపట్ల మొగ్గు చూపుతున్నది. ఓటవలన తెలుస్తుంది. అప్పుడు దీనిలో దేనినో ఒక దానిని అధికారభాషగ నిర్ణయించే సదుపాయం ఏర్పడుతుంది.

దీనిని సావకాశంగా పరిష్కరించవలసేకాని, కొందరు అగడు. ప్రభుత్వం కాని దీనికై తొందర. అవేశంచూపిస్తే క్షేమం కాదు.

ఉండ్రు వెంకటరెడ్డి,
సమితి సభ్యుడు, పొన్నమడ,
తూర్పు గోదావరి.

## నాలుగు నెలలుగా జీతాలులేని ఉపాధ్యాయులు

ఆంధ్రప్రదేశ్‌లోని ఓరియంటల్ స్కూల్స్‌కు గత సెప్టెంబరు నుంచి జీతాలు రాక, ఉపాధ్యాయులందరు అనేకవిధాల కడగండ్ల పాలవుతున్నారు.

సంస్కృత ప్రాధాన్యంగల స్కూల్స్‌ను ప్రయివేటు యజమానులు నడుపుతున్నారు. వీరు కేవలం ప్రభుత్వం గ్రాంట్సు తీసికొని జీతాలిస్తున్నారు. కనీస కమిటీ ఎండ్సు వుండడం తప్పదు.

పిల్లలకు తాపనపని వస్తువులు దరవరలు అధికంగా పెరుగుతున్న ఈ రోజులలో వీరు వీరిని ఆదరపడిన కుటుంబాలవారు ఎడే బాధలు గతిలేనివారు వున్నారు.

గ్రామ పోస్టులు మొదలు దేశాధ్యక్షుని వరకు గుర్తుపూజా మహోత్సవాలు ఉపాధ్యాయుల స్థానం గురించి గుర్తిస్తూ సన్మానాలు చేస్తున్నారికాని భావి పౌరులను తీర్చి దిద్దే ఉపాధ్యాయులవట్ల మాత్రం సదాసంమ్మాలం మారడంలేదు.

ప్రభుత్వం, ప్రజలు విచారించి ఈ పేద ఉపాధ్యాయులకు సత్వరమే జీతాలు ఇప్పించే ఏర్పాటు చేయుకోరిక.

జంపని కామేశ్వరరావు,
సహకార్యదర్శి, ఆంధ్ర ఆర్ట్
శిల్ప మహా సంఘం.

## "ఆస్థానకవి" పదవి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థాన కవి పదవిని శ్రీ కాళ్ళకూరి కృష్ణమూర్తిగారికి ఏరా జాసంతరం ఇ తనకంటే ఎదనికి ఎవరికి లేయ మించబోవడానికి కారణం తెలియడం లేదు. సాహిత్య జిజ్ఞాసువుడు ఈ విషయంలో ఎటు పోవాలో తెలుస్తున్నారు. ప్రభుత్వంవారు వెంటనే తగు చర్యలు తీసుకోవడం అవసరమని భావిస్తున్నాను.

ఉమ్మెత్తాల రమణారావు,
విజయవాడ.

## బస్సుకిందపడి స్త్రీ దుర్మరణం

### జల్లిగ్రామంవద దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసంపేట, జనవరి 16. నరసంపేట జిల్లా నరసంపేట తాలూకా నక్కొండ రెడ్డిపాలెం జల్లిగ్రామం సమీపాన ఎదమిదవ తేదీన ఆర్. టి. సి. బస్సుకిందపడి 45 సంవత్సరాల స్త్రీ మరణించినది.

సంఘటన, జరిగిన తక్షణమే బస్సులోని కొందరు ప్రయాణీకులు కొబ్బిడుగుర్లై ప్రయివరీను బాగా కొట్టారట.

నరసంపేట నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టరు వెళ్ళి డ్రైవరును వర్తంపేట హాస్పటల్‌లో చేర్చి, దర్యాప్తుజరుపుతున్నారు.

## 'నేత్రావతి'

మైసూరు, జనవరి 14— మైసూరుకు చెందిన కరసపట్టణ అనుపత్రిలో దాదాపు 13 ఏండ్ల బాలిక కంటి నుంచి 50 వరకు చిన్న చిన్న గాజుముక్కలను, ఒక ముత్యాన్ని బయటికితీశారు.

అపిల పేరు నేత్రావతి.

ఇవన్నీ తిన్నాన్న అబాలిక బాధపడ లేదట. ఈ విధంగ పరిస్థితి ఇక్కడి దక్షర్లను ఆశ్చర్యపరచినది.

ఈ సందర్భంగా బాలికతండ్రి శ్రీ నారాయణహెగ్డె ఒక ప్రకటన చేస్తూ, ఒకనాడు ఎలుకమ్మాయి ఊరగాయ గాజుజాడి తీసుకొని పరుగు ఉడిందనిపించు. ఆమె గాజు పగిలి ముక్కలయినట్లు అప్పుడు ఆమె స్పృహతప్పి పడిపోగా ఈ దక్షరే కనిపెట్టి చేశారట.

దాక్టర్లు బాలిక నేత్రాలను ఇంకా పరీక్షిస్తున్నారు.

## కర్నూలుజిల్లా గ్రామసేవకుల సంఘం సమావేశం

కర్నూలు, జనవరి 14— జిల్లాగ్రామ స్థాయి కార్యకర్తలు, గ్రామసేవకుల సర్వ సభ్య సమావేశం మొన్న కోడుమూరు పంచాయితీ సమితి ఆఫీసులో శ్రీ వి. మానవ రెడ్డి అధ్యక్షతన జరిగినది.

ప్రభుత్వం గ్రామస్థాయి కార్యకర్తలు, గ్రామసేవకుల ఉద్యోగాలలో ప్రవేశ పెట్టిన నెంటన మార్చులను వచ్చే మార్చి నెలలో గా అమలుజరిపవలసిన ప్రమోషన్లు ఎప్పుడో పీయారటీలు గుర్తించవలసిన, ఉద్యోగం తొలగించినవారికి వెంటనే ఉద్యోగాలను కల్పించవలెనని వారు తీర్మానించారు.

ఎ. డి. ఓ. శ్రీ వి. వెంకటేశ్వరరావు గ్రామస్థాయి కార్యకర్తలు, గ్రామసేవకుల ఉద్యోగస్థాయిలను వారికున్న కృషిలను పరిశీలించారు. శ్రీ టి. ఎన్. నారాయణ రెడ్డి వందనాలర్పణతో సభ ముగిసినది.

## ఎల్. ఎల్. ఎ. సంధ్యకు ఎన్నిక

కాళహస్తి, జనవరి 14— [illegible] లైబ్రరీ అథారిటీ కాళహస్తి తాలూకా నుంచి కాళహస్తి కోటచేరు వందాపురం నుంచి [illegible] శ్రీ పున్నం వెంకట్రామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. [illegible] వందాపురి సర్పంచ్ శ్రీ కె. సుబ్బారెడ్డి ప్రతిపాదించగా ఏర్పాటుచేయబడిన సర్పంచ్ శ్రీ ఎన్. వి. పద్మనాభయ్యను బలపరిచారు. శ్రీ వెంకయ్య ఎన్నికలు నిర్వహించారు. శ్రీ పి. రామిరెడ్డి ఇతర పంచాయతీ సర్పంచులు శ్రీ పున్నం వెంకట్రామయ్యను అభినందించారు.

## మార్కాపురం మునిసిపల్ కౌన్సిల్

### స్థబ్దతలో పడిన స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం జనవరి 16— ఇటీవల మార్కాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ శ్రీ గ్రిందేరి మోహనరావు అధ్యక్షతన జరిగినది.

గత నెలలో జరిగిన సమావేశంలోనే అజండాకు తెలుగులోనూ లేదని. తగినంత వ్యవధి ఉంచనే పనా బడ్జెట్టు ప్రతిపాదించ వీలులేదని, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టం 82 వ నిబంధనను పాటించలేదని శ్రీ దొడ్డా నలమూర్తి పాయింటు అఫ్ ఆర్డరును లేవదీశారు. శ్రీ ఇనపకొళ్ల అప్పయ్య, శ్రీ ఎం. పిత్తారిలేగ కూడా తమ అభిప్రాయాలను తెలిపారు.

మొన్నటి సమావేశంలో శ్రీ దొడ్డా నలమూర్తి వర్గానికి చెందిన 11 మంది కౌన్సిలర్లు వారి అభీష్టాలను తెలిపి బడ్జెట్టును ఆమోదించలేదు. అధ్యక్షునికి చెందిన వర్గం వారు తమ్మిడిమంది వారి అంగీకారం తెలిపారు.

ఈ మునిసిపాలిటీలో పారదర్శకం లేనందున పరిస్థితులు అధ్వాన్నమయ్యాయి. కనీసం జీతం బిల్లులు, టి. ఎ. బిల్లులు కి ఆమోదం పొందక ఉద్యోగస్థులు ఎన్నికలలో కూడా ముఖ్యతత్వాలు ఈ స్థితికితెచ్చి మునిసిపాలిటీ ఎందుకు ఏర్పడినదో అనుకు శిష్యంగా ఉన్నట్టు పౌరులు భావిస్తున్నారు.

పైకోర్టులోనూ, కరూలు తీర్పు కోర్టులోను ఎన్నికల వ్యవహారాలు నాగుతున్నాయి.

అధ్యక్షుని వర్గంలోని ఎక్కువ మెజారిటీ శ్రీ పులపర్తి రెడ్డి కొమ్ముకొని ఎత్తులాన్ని ప్రతిఘటిస్తున్నారని, ఈ మునిసిపాలిటీ ఎక్కువకాలం మనదని వాడుకగా అన్నారు.

## ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వు

### నిలుపుదల చేస్తూ హైకోర్టు స్టే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, జనవరి 16— నాగార్జున సాగర్ అలుకట్టల రోడ్డు డివిజన్ నాలుగవ తరగతి ఉద్యోగులు తమను తొలగిస్తూ ఎలూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలు చేసుకొన్న రిట్ పిటిషన్‌ను ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వైద్య నాథన్ తొలగింపు ఉత్తరువులను నిలుపుదల చేస్తూ గత నెల 28 వ తేదీన ఇంజంక్షన్ జారీ చేశారు.

తమ సీనియారిటీ దినిజన్‌లోపల చూపించని వుండగా పర్మనెంట్ పని సీనియారిటీ చూపి తమను తొలగించి వున్నందున సూపరింటెండెంటు ఇంజనీరు ఉత్తరవును తొలగించే అధికారం లేదని నరసరావుపేట పి. డబ్ల్యు. డి. అర్. బి. ఎన్. ఎస్. అయ్యకట్టు రోడ్డు డివిజన్ నాల్గవ తరగతి వుద్యోగులు తమ రిట్ పిటిషన్‌లో తెలియజేశారు.

## రాజమండ్రిలో జాతీయ బాల్ బాడ్మింటన్ చాంపియన్ షిప్పు

### గురువారం ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 16— ఇక్కడ మొన్న సాధారణంగా జరిగిన 13 వ జాతీయ బాలబాడ్మింటన్ చాంపియన్ షిప్పులో ఈ క్రింది జట్టులు గెలుపొందాయి.

పురుషుల సింగిల్స్:

హైదరాబాద్ 22.20, 21.8, 29-13తో టీమ్ శ్రీ ఉలపర్తి రెడ్డి కొమ్ముకొని ఎత్తులాన్ని ప్రతిఘటిస్తున్నారని, ఈ మునిసిపాలిటీ ఎక్కువకాలం మనదని వాడుకగా అన్నారు.

పాండిచేరిని ఓడించగా, మద్రాసు 20-16, 21-14 తో పాండిచేరిని ఓడించింది. మద్రాసు మైసూరును ఓడించింది. స్కోరు 26.29, 29.19, 29.18. ఆంధ్ర 29.11, 29.10 తో ఎత్తు బెంగాల్‌ను ఓడించగా, బీహారు 20-8 29.22 తో ఢిల్లీని ఓడించింది.

మధ్యప్రదేశ్ 29.18, 24 తో మహారాష్ట్రపై గెలుపొందగా, రైల్వేస్ జట్టు 29.6, 29.12తో మహారాష్ట్రను ఓడించింది. హైదరాబాద్ 29.28, 29.20తో బొంబాయిని ఓడించింది.

బాలురకు జరిగిన పోటీలో ఒరిస్సా 29.9, 39.10తో బీహారును ఓడించింది.

ప్రస్తుతం టోర్నమెంటులో మద్రాసు అధిక్యంలో వున్నది మొత్తం ఏడు మ్యాచీలలో అడగా, ఏడింటిలోను మద్రాసు గెలుపొందింది.

పెదాపురంకు చెందిన శ్రీ మొప్పన చినఅంకయ్య విన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ రిఫరీ శ్రీ ఇ. ఎస్. శ్రీనివాసన్ ముఖ్య అతిథిని అలంకారాలకు పరిచయం చేశారు. విన్నర్స్, రన్నర్స్‌కు శ్రీ అంకయ్య ట్రోఫీలను బహూకరించారు.

## తుంగభద్ర డామ్‌లో అఖిల భారత బాల్ బాడ్మింటన్ పోటీలు

తుంగభద్ర డామ్, జనవరి 16— స్థానిక తుంగభద్ర ప్రాజెక్టు బాడ్మింటన్ కబడ్డీ అధ్యక్షుల ఆధ్వర్యాన అఖిలభారత బాల బాడ్మింటన్ టోర్నమెంటు ఇక్కడ 30 మంది పచ్చేసిన 4 వ తేదీవరకు విస్వహించ బడినాయి. ఎంట్రీలను 15వ తేదీలోగా ఎంపారి.

సీనియర్ పైప్స్, జూనియర్ పైప్స్, లేడీస్ పైప్సులో పోటీలు వుంటాయి జూనియర్ మ్యాచీలు 30 మంది ప్రారంభమౌతాయి. సీనియర్ మ్యాచీలు, లేడీస్ మ్యాచ్‌లు ఫిబ్రవరి రెండవ తేదీనుంచి ప్రారంభమౌతాయి.

బాడ్మింటన్ ఫెడరేషన్ చేత టోర్నమెంటు గుర్తింపబడినందున, రెండు టోర్నమెంట్సులో పాల్గొనే క్రీడాకారులకు రైల్వే కన్సెషన్ సౌకర్యం కూడా లభ్యం చేయబడుతుందని కబడ్ కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. ఎస్. బోయియాలు తెలియజేశారు.

## కరీంనగరం జిల్లా టీచర్ల క్రీడోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరాబాద్, జనవరి 16— ఇటీవల కరీంనగరం జిల్లా ఉపాధ్యాయుల అతుల పోటీలను రాష్ట్రోపాధ్యాయ సంఘం హుజూరాబాద్ సమితి శాఖ ఆధ్వర్యాన ఇక్కడ విజయవంతంగా నిర్వహించారు. ప్రారంభోత్సవం రాష్ట్రోపాధ్యాయ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రాజన్న నిర్వహించారు.

జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య జేతలకు బహుమతులను ప్రదానం చేశారు. తొలుత జిల్లాశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. గోపాలరావు వివేదికను సమర్పించారు.

వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, స్కిప్పింగ్ బాల్, పోటీలలో వరుసగా హుజూరాబాద్, వీణవంక, కరీంనగరం, జగిత్యాల జట్టుకు పీఠాలు లభించాయి. పెద్దపల్లి, జీడి పెద్దపల్లి జట్లకు సాఫ్ట్ బాల్, గేమ్స్ చాంపియన్ షిప్పులు వచ్చాయి.

హుజూరాబాద్ సమితిశాఖ ఉపాధ్యక్షులు శ్రీ ఏ. మనోహర్ రెడ్డి వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిశాయి. శ్రీ నందారెడ్డి, శ్రీ తిరుపతిరావు దర్శకత్వాన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చీఫ్ అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎ. లింగయ్య కార్యక్రమాలను నిర్వహించి అందరి మన్ననలు పొందారు.

## నంద్యాలలో ఫుట్‌బాల్ పోటీలు

నంద్యాల, జనవరి 16— ఇటీవల కోడూరు వెంకటరావు మెమోరియల్ ఫుట్‌బాల్ లీగ్ టోర్నమెంట్సు ఇక్కడ జరిగాయి. టోర్నమెంట్సు అధ్యక్షులు శ్రీ వై. వి. వీరారెడ్డి ఆటల పోటీలను ప్రారంభోత్సవం చేశారు. డాక్టరు రాయపూడి అధ్యక్షతన జరిగిన సభలో పరిషత్తు శ్రీమతి డాక్టరు సరస్వతి బహుమతులు ప్రదానం చేశారు.

పోటీలలో అరు జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన నంద్యాల వై. ఎం. ఎ. టీమును గోల్డు కప్పు రోలింగ్ ట్రోఫీని బహూకరించారు.

## ఉద్యోగులకు బోనస్

బళ్ళారి, జనవరి 16— కరవతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులో మూడు సంవత్సరాలు, అంతకుముందు పర్మనెంటు ఉద్యోగులకు మైసూరు రాష్ట్ర ప్రభుత్వం నెల వేతనాన్ని బోనసగా ప్రకటించింది.

కాంట్రాక్టుకంటే ముందుగానే కరవతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేసినందుకు రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు ఇలా బోనసను ప్రకటించింది.

## పాఠ్యాంశాలుగా "రైళ్ళపల్ల ప్రయోజనాలు"

మైసూరు, జనవరి 16— రైళ్ళ పట్టాలపై యోగాసనం విద్యార్థి దశలోనే బాగా బోధించడానికి రైల్వే బోర్డు వారు ఒక సూచనను అమలులో పెడుతున్నారు.

రైల్వే మంత్రి శ్రీ పూనాచా అందుకు అంగీకరించి, తమ రాష్ట్రాలలో రచించే పాఠ్యగ్రంథాలలో ఒకటి రెండు పాఠ్యాంశాలు రైల్వేలకు, వాటి బహుముఖ ప్రయోజనాలను గురించి వ్రాయించవలెనని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.

ఈ సూచన మైసూరు రాష్ట్రప్రభుత్వానికి అందినది.

## నిజామాబాద్‌లో బాల సమాఖ్య స్థాపన

నిజామాబాద్, జనవరి 16— ఇటీవల స్థానిక ఆర్యసమాజ భవనంలో కార్పొరేషన్ బాల సమాఖ్యను శ్రీ ఎస్. కృష్ణమూర్తి ప్రారంభించి, బాలసమాఖ కార్యదర్శులను చిత్రలేఖనం, వ్యాసరచనల పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు. కళాస్వస్తి" వలంటీరు శ్రీ వీర భద్రాచారి మాట్లాడారు.

## పలమనేరులో మార్కెట్‌యార్డు

### శ్రీ టి. సి. రాజన్ చే ప్రారంభోత్సవం

పలమనేరు, జనవరి 16— "రైతులు సందించినవారందరు పరిపాలనకు, నిలకడైన మార్కెటికి పూచీ ఇచ్చినంతమాత్రాన మార్కెట్ యార్డు ప్రారంభోత్సవంతో రైతులకు సాధారణంగా లభించే ఆర్థిక సౌకర్యం వర్తకులద్వారా ఇక జరగదు. సంవత్సరం పొడవునా అర్థిక సహాయం లభించకపోతే మధ్య తరగతి రైతులు తమ పొలాలను విక్రయించవలసి కమిటీ మార్కెటు కమిటీలు ఈ బాధ్యతనుతీసుకోవాలి.

"అంతేకాదు వ్యాపారస్థుల పోటీపద్ధతికి పైధర నిర్ణయించడం సబబుకాదు. కనుక పట్టే పన్నుల పర్యవసానం ఈ సంవత్సరమే మార్కెట్ యార్డుల ద్వారా ప్రతిబింబిస్తే, దీనిని సంతోషించవలసినవారు రైతాంగానికి హామీనివ్వాలి. లేకపోతే మార్కెట్ యార్డులు విఫల యోజనం కాగలవు" అని ఇటీవల ఇక్కడి మార్కెట్ యార్డు ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీ టి. సి. రాజన్ పేర్కొన్నారు.

సభకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ టి. ఎన్. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు మార్కెట్ గోదాములు ప్రారంభోత్సవంచేశారు. సభలో సమితి అధ్యక్షులు శ్రీ రామిగౌడు, స్థానిక న్యాయవాది శ్రీ పి. అమరినాథ్ బాబు ఉపన్యసించారు.

## మైసూరులో పి. యు. సి. రెండేండ్ల కోర్సు

బళ్ళారి, జనవరి 16— ప్రి యూనివర్సిటీ కోర్సు రెండేండ్ల కాలాన్ని రెండు సంవత్సరాలుగా మైసూరు రాష్ట్ర ప్రభుత్వం ఎమ్యుకేషన్ కమిషన్ సూచన ప్రకారం నిర్ణయించనది.

మైసూరు ప్రభుత్వం నియమించిన రాష్ట్ర విద్యా సలహాసంఘంవారు ఇటీవల జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పి. యు. సి. రెండు సంవత్సరాల కోర్సును ప్రవేశ పెడ్డవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కోరినది.

## శరావతి ప్రాజెక్టు ఉద్యోగులకు బోనస్

బళ్ళారి, జనవరి 16— శరావతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులో మూడు సంవత్సరాలు, అంతకుముందు పర్మనెంటు ఉద్యోగులకు మైసూరు రాష్ట్ర ప్రభుత్వం నెల వేతనాన్ని బోనసగా ప్రకటించింది.

కాంట్రాక్టుకంటే ముందుగానే శరావతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేసినందుకు రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు ఇలా బోనసను ప్రకటించింది.

## పాఠ్యాంశాలుగా "రైళ్ళపల ప్రయోజనాలు"

మైసూరు, జనవరి 16— రైళ్ళ పట్టాలపై యోగాసనం విద్యార్థి దశలోనే బాగా బోధించడానికి రైల్వే బోర్డు వారు ఒక సూచనను అమలులో పెడుతున్నారు.

రైల్వే మంత్రి శ్రీ పూనాచా అందుకు అంగీకరించి, తమ రాష్ట్రాలలో రచించే పాఠ్యగ్రంథాలలో ఒకటి రెండు పాఠ్యాంశాలు రైల్వేలకు, వాటి బహుముఖ ప్రయోజనాలను గురించి వ్రాయించవలెనని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.

ఈ సూచన మైసూరు రాష్ట్రప్రభుత్వానికి అందినది.

## శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయుల సమావేశం

శ్రీకాకుళం, జనవరి 16— శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయ యూనియన్ కార్యవర్గం, రాష్ట్ర ఎమిక యూనియన్ సర్వసభ్య సమావేశం నిలయ కార్యదర్శి ఆర్. వి. ఎం. [illegible] శ్రీ గుండు సర్వేశ్వరరావు అధ్యక్షతన ఇటీవల జరిగినవి. ప్రముఖులు పట్టాభి సత్యనారాయణ, విశ్వనాథం, కేశవులుగారు ప్రభృతుల ప్రసంగించారు. సహ యోగార్యదర్శి శ్రీ ఎస్. రంగనాయకులు వందనాలను సమర్పించారు. ప్రధానోపాధ్యాయులు సమస్యలు, పదోన్నతులు, కనీస వేతనాలు ప్రభృతుల గురించి చర్చించారు.

## శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయుల సమావేశం

శ్రీకాకుళం, జనవరి 16— శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయ యూనియన్ కార్యవర్గం, రాష్ట్ర ఎమిక యూనియన్ సర్వసభ్య సమావేశం నిలయ కార్యదర్శి ఆర్. వి. ఎం. [illegible] శ్రీ గుండు సర్వేశ్వరరావు అధ్యక్షతన ఇటీవల జరిగినవి. ప్రముఖులు పట్టాభి సత్యనారాయణ, విశ్వనాథం, కేశవులుగారు ప్రభృతులు ప్రసంగించారు. సహ యోగార్యదర్శి శ్రీ ఎస్. రంగనాయకులు వందనాలను సమర్పించారు. ప్రధానోపాధ్యాయులు సమస్యలు, పదోన్నతులు, కనీస వేతనాలు ప్రభృతుల గురించి చర్చించారు.

## పల్లెలు:బస్తీలు

**అంబాజీపేట :** కొత్తపేట తాలూకా అవిదిలో విశాఖ సహకార పరపతి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. సమితి సహకార విస్తరణ శాఖాధికారి శ్రీ మారంపూడి సుబ్బారావు ఎన్నికను నిర్వహించారు. ఈ కింది వారు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు. సర్వశ్రీ వెత్సా పట్టాభి రామస్వామి, కొనకళ్ళ కొండయ్య, పురిగా ప్రభాకరరావు, దూళిపాల తెయ్యి, పిన్నా పశ్శేశ్వరావు, పిల్లుల నరసింహస్వామి, పేరాల సత్యనారాయణ, నెల్లి నరసింహం, మద్ది శెట్టి గంగారావు. డైరెక్టర్ల సమావేశంలో శ్రీ వెత్సా పట్టాభి రామస్వామి అధ్యక్షులు శ్రీ కొనకళ్ళ కొండయ్య ఉపాధ్యక్షులుగా ఎకగ్రీవంగా ఎన్నికయారు.

**రఘుదేవపురం :** తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి తాలూకా కొడుకొండ పంచాయితీ సమితిలోని రఘుదేవపురం పంచాయితీకి 1967-68 సంవత్సరంలో వసూలు కావలసిన అస్తిపాతుల పన్నులు, దుకాణాలు నూటికి నూటపాళ్ళు వసూలు అయ్యాయి. ఇలా నూరు నెలలు ముందుగానే వసూలు కావడం ఈ ప్రాంతపు పంచాయతీల చరిత్రలోనే ప్రథమమని భావిస్తున్నారు. వసూళ్ళలో ప్రతిభ, పంచాయతీ కార్యదర్శి హరిదాసు శ్రీ కె. సత్యనారాయణ, సిబ్బంది, సర్పంచ్ శ్రీ గన్నెన శాస్త్రి, సభ్యులు అపరిశ్రమ చేశారు.

**శ్రీకాకుళం :** జిల్లాపరిషత్తు పర్యటక బృందం ఎంప్లాయీస్ సహకార సంఘం మొన్న ఇక్కడ శ్రీ వి. వి. వెంకట్రావు అధ్యక్షతన జరిగినది. జనరల్ సెక్రటరీ శ్రీ ఎం. రామమూర్తి మాట్లాడారు. ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ కె. మహేశ్వరరావు-అధ్యక్షులు, శ్రీ టి. అచ్చుతం-ఉపాధ్యక్షులు, శ్రీ డి. రామారావు కార్యదర్శి, శ్రీ కె. బేగ్ ఉపకార్యదర్శి, శ్రీ పి. రాజేశ్వరరావు కోశాధికారి.

**బొబ్బిలి :** చాలమంది కైత్రి సభ్యులు అయిన ఖలం లేదని భారతదేశానికి తామే చెడిపోవడం కామనే దృష్టితో [illegible] దీనిని వారు పరిహరించి భారతీయుల వారి దేహంలో పట్టి చూస్తున్నదని సభ్యులను గుర్తించి సంఘటిత దృక్పథాన్ని పెంపొందించి ప్రగతికి దోహదమియవలెనని, కైత్రిస్తవ మతం స్వీకరించినంత మాత్రాన వారలో భారతీయుల మార్గం కాదని ఇక్కడ జరిగిన హరిజన కైత్రిస్తవ సభలో ప్రముఖ తెలుగువారి శ్రీ జ్ఞానానందకరం ఉద్ఘాటించారు. సభకు స్థానిక హరిజన కైత్రిస్తవ నాయకులు శ్రీ అలజంగి సూర్యయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు దేవుళ్ళపల్లి మోహనరావు సురగిలి పిరిపిల్లు, ఎ. కృష్ణారావు కూడా ప్రసంగించారు. శ్రీ కె. జాన్ మనోహరం వందన వాదనం కావించారు.

**చెన్నూరు:** మొన్న ఇక్కడ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో స్వయం ప్రభుత్వ దినోత్సవం జరిగినది. ఈ సందర్భంగా "అభినవ భోజుడు" శ్రీ మాన్ భానుమూర్తి వరదరాజులు విద్యార్థులకు సందేశాన్నిచ్చారు.

**నంద్యాల :** సబ్ డివిజన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్‌వారు మొన్న సమావేశమై ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ బి. నారాయణ, డివిజనల్ సెక్రటరీ: శ్రీ కె. ఆదినారాయణ రెడ్డి, ట్రెజరర్: శ్రీ డి. ఎ. రంగం, ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా మరి ఏడు మందిని ఎన్నుకున్నారు.

**కాళహస్తి :** వర్తకులు సంఘం యూనియన్లు మొన్న ఇక్కడ వర్తకుల రక్షణకంగా జరిగాయి. వారి అంగీకారంతో మూడవసారి సంఘం సభ్యులు బహుమతి పేట కంపాలపల్లి గంగమ్మ గుడిదగ్గర శ్రీ వి. గోవిందాచారి అధ్యక్షతన సమావేశమై తమ సమస్యలు చర్చించారు. శ్రీ రామలింగం వారి వందన సమర్పణతో సభ ముగినింది.

**క్రోదాడు :** గతరెండు నెలలుగా కోదాడు పంచాయతీ సమితిలో ప్రభుత్వ బకాయిలు, పంచాయతీ పన్నుల వసూళ్ళు ఉద్యమం సమితి సభ్యుల పర్యటనవలన ప్రస్తుతం సమితి బకాయి దిమాండు 193 వేలు ఉండగా రు 60 వేలను ఇప్పటి వరకు వసూలు చేశారు. దాతిరాలు, ఎర్రవరంగ్రామ పంచాయతీలు నూటికి నూరు పాళ్ళువసూలు వసూలు చేశాయి సమితి సభ్యులిని అధ్యక్షులు శ్రీ కె. జగదీంద్రరెడ్డి అభినందించారు.

**ఒంగోలు :** మద్రాసు పంచాయతీ సమితిలో 1967-68 ఆర్థిక సంవత్సరానికి 103 వెనకబడ్డ అనర్హులవనీలు, 87 నిరక్షరాస్యులు అనర్హులవనీలు. 146 మంది స్త్రీలకు లాభకరమైన అనర్హులం కుటుంబనియంత్రణ పథకంకింద నాధించారు. జాతీయ పొదుపు ఉద్యమం కింద ఈ సమితికి ఈ సంవత్సరానికి రెండు లక్షలు లక్ష్యంగా ఇవ్వగా. ఇప్పటివరకు, 2 రు.47.650 లు వసూలు చేశారు.

**పెదాపురం :** మునిసిపల్ టీచర్స్ యూనియన్ సమావేశం ఇటీవల ఇక్కడ శ్రీ ఎ. వి. సీతారామారావు అధ్యక్షతన జరిగినది. శ్రీయుతులు పి. వి. ముత్తారావు, కె. కృష్ణమూర్తి, దొండపాటి సత్యనారాయణమూర్తి, ఎల్చెట్టి బంగ్రాజు, రాళ్ళపల్లి మురళీ మోహనరావు ప్రసంగించారు. శ్రీ కొత్తపల్లి సీతారామారావు స్వాగతం పలుకగా, శ్రీ సరిల రాజారత్నం వందన సమర్పణం చేశారు.

## రాజమండ్రిలో జాతీయ బాల్ బాడ్మింటన్ చాంపియన్ షిప్పు

### గురువారం ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 16— ఇక్కడ మొన్న సాధారణంగా జరిగిన 13 వ జాతీయ బాలబాడ్మింటన్ చాంపియన్ షిప్పులో ఈ క్రింది జట్టులు గెలుపొందాయి.

పురుషుల సింగిల్స్:

హైదరాబాద్ 22.20, 21.8, 29-13తో టీమ్ శ్రీ ఉలపర్త

# చెరకు ఉత్పత్తి దారుల సమస్యల పరిశీలన

## ఫిబ్రవరి మూడవవారంలో కేంద్ర మంత్రి శ్రీ షిండే నిజామాబాద్ విజయవాడలలో పర్యటన

హైదరాబాద్, జనవరి 16 — చెరకు ధరను రు. 110 ల నుండి రు. 150 లకు పెంచాలని, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలలో చెరకుకు చాలా అధికంగా ధరను నిర్ణయించుకున్నారని ఆంధ్ర ప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల ప్రతినిధులు మొన్న కేంద్ర మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండేను కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

ఇతర రాష్ట్రాలలో ఎందువలనయితే స్వల్పంగానే చెరకుకు ఎక్కువ ధరను ముట్టచెబుతున్నవని, తమ పాకర్మాగారాలు నష్టంగా చరకులు అమ్మి చమురు నష్టపోతున్నారని రైతులు వారే అధికంగా ధరను చెల్లిస్తున్నారని ఈ ప్రతినిధి వరావిని మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే ఎదరించారు. పేర్కొన్నవాడేమ్యంలో చెక్కర ధరలు తగ్గాయి వున్న దృష్ట్యా వారు చక్కెర అధిక ధరకు చెల్లిస్తున్నారని ఆయన అన్నారు. అందువల్ల ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని చక్కెర మిల్లులు వెనుకాడవలసిన అవసరంలేదని ఆయన అన్నాడు.

చెక్కర ఉత్పత్తి ప్రయోజనాల దృష్ట్యా రైతులకు ఎక్కువ ధరను ముట్టచెప్పాలని రాష్ట్రంలోని ప్యాక్టరీలకు ప్రభుత్వం నచ్చచెప్పగలదని ఆశాభావాన్ని కేంద్రమంత్రి వ్యక్తంచేశారు.

చెరకు ఉత్పత్తిదారుల సమస్యలను పరిశీలించే నిమిత్తం ఫిబ్రవరి మూడవ వారంలో నిజామాబాద్, విజయవాడలలో పర్యటించడానికి శ్రీ షిండే అంగీకరించారు.



మద్రాసులో జరుగుతున్న జాతీయ పోటీలలో పాల్గొనడానికి విజయవాడనుంచి బస్సులదేరి వెళ్ళిన ఆంధ్ర రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ టీము

# శ్రీ రాజీవ్ నారాయణ్ ఆరోగ్య పరిస్థితి

## విశ్రాంతి గైకొనవలసిందిగా వైద్యుల సలహా

వారణాసి, జనవరి 16 — నాలుగు రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న సంయుక్త పోలీసుపార్టీ నాయకుడు శ్రీ రాజీవ్ నారాయణ్‌ను నిన్న వైద్యులు పరీక్షచేసి పూర్తి విశ్రాంతిగైకొనవలసిందిగా సలహా ఇచ్చారు.

శ్రీ భరణీసింగ్ రాజీనామా చేయాలని కోరుతూ 12 వ తేదీ నుంచి బనారసు హిందూ యూనివర్సిటీ మెయిన్ గేటువద్ద ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజీవ్ నారాయణ్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

ఉత్తర ప్రదేశ్ ఎక్సయిజ్ మంత్రి శ్రీ రామ్‌చంద్ర వికార్ శ్రీ రాజీవ్ నారాయణ్ ఆరోగ్యాన్ని గురించి టెలిఫోన్ ద్వారా తెలుసుకొన్నాడు. నిరాహారదీక్ష విరమించవలసిందిగా శ్రీ రాజీవ్ నారాయణను శ్రీ వికార్ కోరినట్లు తెలుస్తున్నది.

## విద్యార్థుల నిరాహార దీక్ష విరమణ

సంయుక్త పోలీసు పార్టీ నాయకుడు శ్రీ రాజీవ్ నారాయణ్‌కు బోటిగా నిరాహారదీక్ష జరుపుతున్న బనారస్ హిందూ యూనివర్సిటీ విద్యార్థులు ముగ్గురు నిన్న రాత్రి తమ దీక్షను విరమించుకొన్నారు.

శ్రీ రాజీవ్ నారాయణ్ తన నిరాహార దీక్ష స్థలాన్ని మార్చుకొనాలని కోరుతూ ఇద్దరు విద్యార్థులు విరళ ప్రతం చేస్తుండగా, మరొకరు భాషా ఆందోళన సందర్భంలో అరెస్టు అయిన విద్యార్థులందరిని విడుదల చేయాలని కోరారు.

బనారస్ యూనివర్సిటీ మెడికల్ సైన్స్ కాలేజి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమేశ్ విద్యార్థులకు నచ్చచెప్పి వారి నిరాహార దీక్షను ఉపసంహరించుకొనేటట్లు చేశారు.

# ఉత్తర ప్రదేశ్‌లో విపరీతంగా చలి

## ఆరుగురు మరణించినట్లు వార్తలు

లక్నో, జనవరి 16 —

ఉత్తర ప్రదేశ్‌లో గత కొద్దిరోజులుగా వస్తున్న చలిగాడ్పుల ఉధృతానికి సుమారు ఆరుగురు మరణించినట్లు తెలుస్తున్నది.

గత కొద్ది రోజులుగా చలిగాడ్పులు చాలా తీవ్రంగా వీస్తున్నవి. రాష్ట్రంలోని పెక్కు చోట్ల ఉష్ణోగ్రత సహజత స్థాయి కన్నా దిగజారిపోతున్నట్లు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

రాష్ట్రవ్యాప్తంగా రాత్రి వేళలయందు ఉష్ణోగ్రత మామూలుకంటె ఎక్కువగా వుంటున్నది. నైనీతాల్ వద్ద మైదాన ప్రాంతాలలో కనిష్ఠ ఉష్ణోగ్రత మూడు డిగ్రీల మాత్రమే ఉన్నది.

అనధికార వార్తల ప్రకారం చలిగాడ్పుల వల్ల ఆరుగురికైనా మరణించినట్లు తెలుస్తున్నది.

లక్నోలో కనిష్ఠ ఉష్ణోగ్రత నిన్న 0 డిగ్రీల నుంచి నాలుగు డిగ్రీల వరకు పడిపోయింది. ఇదే విధంగా పెక్కు పట్టణాలలో నగరాలలో కనిష్ఠ ఉష్ణోగ్రత రెండు